త్రిల్లింగ్ కథలు



# సాహిబ్, బీబీ, ఔర్ సైతాన్!

## ఎమ్బీయస్ ప్రసాద్

"అతన్నంతా సైతాన్ అంటారుట!" అంది దొరసాని మానేజర్‌ని సాలోచనగా చూస్తూ.

"ఎవడా అన్నది? ఇన్నాళ్లూ మేనేజర్లు చచ్చుదద్దమ్మలు, చవట పీనుగులు. ఇతను శిస్తులు పకడ్బందీగా వసూలు చేస్తున్నాడని రైతులా పేరు పెట్టారేమో!" అన్నాడు దొర.

"ఆ నల్లపాంటు, నల్ల సాక్స్, నల్ల గ్లౌవ్స్- మనిషీ కారునలుపు. సైతానంటే అనరూ? కానీ ఇతనంటే ఆడాళ్లు ఎలా పడిఛస్తారో ఆశ్చర్యం!" అంది వడ్డాణం సవరించుకుంటూ.

"మరో పుకారు. ఆ కుర్రాడు కాస్త కఠినం, కఠినంగా మాట్లాడతాడు. శిస్తు ఎగ్గొడితే చమ్డా లెక్కదీస్తాడు. అంతమాత్రాన సైతాను అనడమే!?" అన్నాడు దొర మేనేజర్‌ను వెనకేసుకొస్తూ.

"పోన్లెండి, పెళ్లయిన మూడు నెలల్లో మీతో నేనెప్పుడు నెగ్గాను? ఇంతకీ ఎందుకు వచ్చాడట?"

"ఏవో, జమీ గొడవలు. భోజనానికి లేద్దామా?"

"సరే, పదండి!" అంటూ భోజనాల హాలుకి నడుస్తూనే ఉండబట్టలేక మళ్లీ మేనేజరు సంగతి ఎత్తింది. "మిమ్మల్ని ఏ విషయంగానో ఒప్పించడానికి శ్రమ పడుతున్నట్టున్నాడు ..."

"ఎవరి సంగతి మాట్లాడుతున్నావు?" అన్నాడు పరధ్యానంగా దొరసాని భుజాలు నిమురుతూ.

"అదే, మీ మొనగాడు మేనేజరు గురించి!" అంది దొరసాని వెక్కిరిస్తూ.

"అదా! రైతులంతా పొగరుబట్టి ఉన్నారంటాడు. కఠినంగా శిక్షిస్తామంటే తప్ప వసూళ్లు రావంటాడు. నాన్నగారి కాలంనాటి భూగృహం మళ్లీ తెరిస్తే మంచిదంటాడు."

"మీ నాన్నగారు అతనికెలా తెలుసు?"

"నాన్నగారి గురించీ, కోటలోని భూగృహం గురించీ ఈ ప్రాంతంలో విననివారెవరు? పన్నులు సరిగ్గా కట్టనివాళ్లను ఆ భూగృహంలో రెండురోజులు పెడితే చాలు, ఎంతటి మొండి వెధవలూ లొంగివచ్చేవారని ఇప్పటికీ చెప్పుకుంటారు. దాన్ని ఎవరూ చూడకున్నా చాలా

కథలు వ్యాప్తిలో ఉన్నాయి!"

"నేనూ విన్నానులెండి! ఆయన చండశాసనుడనీ, ఆయనకు ఇరుగు పొరుగు జమీందార్లలో చాలామంది శత్రువులున్నారనీ, రైతలుని కాల్చుకు తినేవాడనీ ..."

"ఆయనతో మా వంశప్రతిష్ఠకు కళంకం వచ్చింది. ఆ మచ్చ పోగొట్టడానికే నేను ఉదారంగా ఉంటూ, అలుసైపోయాను. ఈ మేనేజర్ వచ్చాక పరిస్థితి మెరుగుపడింది. కానీ ఆ భూగృహం మళ్లీ తెరవమని అనడం నాకు నచ్చటంలేదు!"

"అందుకే అతన్ని సైతాను అన్నాను నేను!"

"నువ్వో బుజ్జి చిలకవి. నీకందరూ సైతాన్ల లాగా, మాయలమరాఠీలాగా అనిపిస్తారు."

"అలా అయితే మీరు గోరింక అంటారు."

"ముసలి గోరింక ..." అన్నాడు దొర తన నెరిసిన గడ్డాన్ని నిమురుకుంటూ.

"ఏమో, నా కంటికి మాత్రం పదహారేళ్ల బాలా కుమారుడిలాగానే అనిపిస్తున్నారు!" అంది దొరసాని భర్తను హత్తుకుంటూ.

"అయితే మనిద్దరిదీ ఒకే వయసన్నమాట!" అన్నాడు దొర మురిసిపోతూ.

భోజనం చేస్తూండగా దొరసాని భూగృహం మాట ఎత్తింది. "పెళ్లయి రాగానే కోటంతా చూపించారు. ఆ భూగృహంమాత్రం చూపించలేదేం? చూడాలని ఉంది."

"కోటలో ఉన్నవాళ్లకే చాలామందికి అది తెలీదు. ఇప్పుడు వాడటంలేదుగా. మామూలు నేలలా కనబడేచోటే ఓ గుర్తు ఉన్నచోట చూస్తే నేలబారుగా ఓ తలుపు కనబడుతుంది. దాన్ని తెరిస్తే మెట్ల వరుస. కిందకు వెళ్లాక చీకటే చీకటి. శిక్ష పడ్డవాళ్ల కళ్లకు గంతలు కట్టి తెచ్చేవారు పనివాళ్లు. అయినా నీకంత ఆసక్తిగా ఉంటే, భోజనమైన తర్వాత చూపిస్తానులే!"

"నా బుజ్జిగొరింక, నా ముచ్చట తీర్చే గోరింక!" అంటూ బుగ్గలమీద ముద్దాడింది దొరసాని వంటవాళ్లు అలా వెళ్లగా చూసి.

● ● ●

"నిన్ను సైతాను అంటారుట!" అంది దొరసాని తల దువ్వుకుంటూ.

"మీకేమైనా అభ్యంతరమా?"

"నాకెందుకు అభ్యంతరం? నన్నేమైనా ముగ్గులోకి లాగుతున్నావు కనకనా?"

"ముగ్గులోకి లాగేవాళ్లు చెప్పి లాగరు."

"నీ మీద నీకు బాగా నమ్మకమే!"

"మీలాగే ..."

"నీవన్నీ వంకర మాటలే!"

"సైతానులాగ?"

"నిక్షేపంగా. సైతానులా తుంటరివి కూడా!"

"నేను తుంటరినయితే, తన డ్రెసింగు రూమ్‌లో దేవతా వస్త్రాలు ధరించిన సౌందర్య దేవతకు నాతో ఏం పనితో పిలిపించిందో?"

"దేవతలను చెడగొట్టటానికేగా సైతాను! మావారి చెంత చేరి ఆ భూగృహం మళ్లీ తెరవమని పాడు సలహాలు ఇస్తున్నావుట?"

"అలా అని మీవారే మీతో చెప్పారా?"

"అవును. అలా చెప్పి, దాన్ని చూపించారు. ఎంత భయంకరంగా ఉందో! అది తెరవమన్నవాళ్లు ఎంత క్రూరులో? దేనికైనా తెగించే రకం. ఆ గదిలో చీకటి, చెమ్మ. ఎక్కడో పాతాళంలో- గొంతు చించుకున్నా ఏ నరప్రాణికీ వినపడదు!"

"మీ కళ్లు మెరుస్తున్నాయి. మీకది నచ్చిందా?"

"నచ్చడమా? నీకేమైనా మతిపోయిందా? తలుచుకుంటేనే ఒళ్లు జలదరిస్తోంది."

"అప్పటిమాటెలా ఉన్నా, ఇపుడు మీ ఒళ్లు జలదరిస్తూంటే ముచ్చటగా ఉంది."

"ఆ చక్రం... ఆ ఇనుప బూటు ... ఆ బండకొయ్యలో పెడితే చేతులూ, పాదాలూ ... నా పాదాలు చూశావా, ఎంత చిన్నగా ఉన్నాయో!"

"భలే అందంగా ముద్దొచ్చేట్టు ఉన్నాయి."

"నాకు కాలివేళ్లు పెద్దగా ఉంటే నచ్చదు. నా కాలివేళ్లు చిన్నవి. నీవెలా ఉంటాయి?"

"దొరసానిగారు మర్చిపోతున్నారు - సైతానుకి పాదాలూ, వేళ్లూ కాదు గుర్రండెక్కలుంటాయి."

"అవును. మర్చేపోయాను. మరి తోకేదీ? నీ కొమ్ములేవీ?"

"మీవారికిచ్చేశా కొమ్ములు. అవి దొరలకుండాలి. నాలాంటి పనివాడికెందుకు?"

"దానికేముంది, నువ్వే దొరవు కావచ్చు. కొమ్ములు నీవే ఉంచుకుని తోక ఆయనకిచ్చేయి. ఆ భూగృహంలో పంజరంలో కోతిలా కూచుని తోక వేలాడేసుకుని కూచుంటారు."

"ఏ పంజరం?"

"చెప్పలేదు కదా, ఆ భూగృహంలో కోతి పట్టేటంత పంజరం ఉంది. దాంట్లో మనుషుల్ని పెట్టేవారని మా వారు చెప్పారు. అందులో పెట్టినవాళ్లు నిలుచోలేరు, పడుకోలేరు, కూచోలేరు. కూచోవాలంటే ఇనుప ముళ్లమీద కూచోవాల్సిందే. జంతువులా ఒంగి ఉండాల్సిందే. ఆ విధంగా రోజుల తరబడి. తలుచుకుంటేనే ఒళ్లు గగుర్పొడుస్తోంది. దాంట్లో పెట్టినవాళ్లు విడిచిపెట్టమని వెర్రిగా కేకలు పెట్టేవారట. అలా అరిచి, అరిచి పిచ్చెక్కిపోయేదట. నా మట్టుకు నాకు ఆ బండకొయ్య ఎక్కించినా ఫర్వాలేదు కానీ ..."

"అదెక్కి అందమైన పాదాలు నలిగిపోయినా ఫర్వాలేదు కానీ ..."

"అలా మాట్లాడకు. ఒళ్లు జలదరిస్తుంది."

"జలదరిస్తే చూడాలనే అలా అన్నది."

"నువ్వు అచ్చమైన సైతానువి. ఇక నువ్వు వెళ్తే మంచిది. దొరగారు ఏ క్షణాన్నైనా రావచ్చు."

"రేపు మళ్లీ కలిసేదా, దొరసానీ!"

"నేను కబురంపుతానులే, ప్రస్తుతానికి వెళ్లు!"


అతను వెళ్లిపోయాక దొరసాని ఆలోచనల్లో పడిపోయింది. మేనేజరు ముద్దుపెట్టుకుని వెళ్లిపోయిన కాలివేళ్లను నిమిరింది. వెచ్చగా తోచింది. వెచ్చని ముద్దుల గురించి పాటల్లో వింది. ఇవాళే అనుభవించింది. మేనేజరు శరీరం సలసల కాగుతోంది. తన శరీరాన్ని కలవాలని కలవరిస్తోంది. కలవరించనీ? ఎప్పటికో అప్పటికి తను అప్పగించక మానదు. అప్పటివరకైనా ఆ సైతానుని తపించనీ,



## సిమ్రాన్‌కు గుడి

కటౌట్లకు సినిమా విడుదలనాడు దండలు వేయడం, పాలతో అభిషేకాలు చేయడం దాటిపోయింది. ఈ అభిమానం ఎంత తారస్థాయికి చేరుకోకపోతే ఆమధ్య తమిళనాడులో కుష్బూకు గుడి కట్టిస్తారు? ప్రస్తుతం తమిళనాడులో సిమ్రాన్ హవా నడుస్తున్నందున ఆమె అభిమానులంతా తమిళనాడు తిరుచ్చిలో గుడి కట్టేందుకు సన్నాహాలు మొదలుపెట్టేశారు. "అభిమానం ఉండొచ్చుగాని, మరీ ఇలా వెర్రితలలు వేయడం మంచిదికా" దని అంటోంది సిమ్రాన్. పైకి అలా అంటోందేమోగాని, లోపల సంతోషంగా ఉండదూ! ఏదేమైనా, 'కుష్బూ పోయి సిమ్రాన్ వచ్చే.....' అని అక్కడ అభిమానులు గుడి నిర్మాణానికి ఇటుకలు పేరుస్తున్నారు.

లలిత




ఉల్లిపొర దుస్తుల్లోంచి కనబడే తన అందాలు అతన్ని ఊరించనీ. అది తలుచుకుని తలుచుకుని క్రమంగా పిచ్చెక్కిపోయి తను చెప్పినట్టు విననీ.

పక్కమీదకు వాలుతూ ఆమె తన రూపాన్ని అద్దంలో చూసుకుంది. ఆడదిగా పుట్టడం, అందునా అందంగా ఉండటం ఎంత అదృష్టం. తన అందం చూసే కదా పేదదానినని కూడా చూడకుండా దొర పెళ్లాడాడు; ఈ సైతాను మేనేజరు వెంటపడుతున్నాడు. ఈ మేనేజరు సమర్థుడు. ఈ మేనేజరులాంటివాడు వెంటనుంటే జమీనంతా తను పాలించవచ్చు. దొరను భూగృహంలో బందీ చేస్తే సరి. ఎక్కడి కెళ్లాడని ప్రజలు అడిగితే తమకు తెలీదంటే చాలు. భూగృహం ఎక్కడుందో ఎవరికి తెలుసు కనక? తను దొరసానిగా రాజ్యం ఏలుతూ మేనేజరుకు పూర్తి అధికారాలు ఇచ్చేస్తే చాలు.

రైతుల్ని చావగొట్టి ఈ మేనేజరు జమీ ఆదాయం పెంచుతాడు. పొరుగునున్న వెంకటాపురం జమీందారు రంగరాయుడికి కళ్లు కుడతాయి. అసలే కోడె వయసులో ఉన్న సోగ్గాడు. పక్క జమీని ఓ అందగత్తె ఒంటరిగా పాలిస్తుంటే కన్ను పడకుండా ఉంటుందా? మేనేజరుగాడిని లేపేసి, తననీ, తన జమీనీ ఆక్రమించాలని చూస్తాడు. కబురంపుతాడు, తనను పెళ్లాడమని. అప్పుడు తను రెండు రాజ్యాలకూ రాణీని చేయమని షరతు పెట్టాలి. ఒప్పుకుంటాడా? ఒప్పించడంలోనే ఉంది తన ఘనత.

మగాళ్లు తనంటే ఎలా పడి ఛస్తారో? అందీ అందనట్టు చిన్నచిన్న కొసరులు పెడితేచాలు మగాళ్లు కుక్కల్లా నాలుక చాచి, ఒగర్చుకుంటూ వెంటపడతారు. ఈ మేనేజరుగాడిని చూస్తేనే తెలుస్తుంది తన తడాఖా. కొన్నాళ్లలో ఈ బింకం కూడా సడలి ఆకలి తీర్చమని ఏడుస్తాడు. డొక్క మాడుస్తుంది తను. ఎప్పుడో 'రా, భోంచేద్దువుగాని' అంటూ పిలుస్తుంది. అతడు ఎగబడి, ఇన్నాళ్ల ఆకలి ఒక్కసారి తీర్చుకోబోయి భంగపడడం ఖాయం. తను నవ్వుతుంది. నవ్వుతూనే నిమిషాల్లో మళ్లీ ఆకలి రగిలిస్తుంది. అతను మళ్లీ విందుకు తయారవుతాడు. ఈసారి కడుపారా, తనివితీరా ...అబ్బ, భలేగా ఉంటుంది, సైతానుతో ప్రణయం!

❁ ❁ ❁

"అందరూ సైతానంటారుగా, మరి నేను ఏదో మంత్రం వేసి నిన్ను వశపరుచుకోవచ్చుగా?"

"బహుశా ఇది నువ్వాడే ఓ ఆటేమో. సైతాను ఎంతకైనా తగును. ఇదిగో, ఈ అరచేయి ముద్దుపెట్టుకోడానికి కూడా వెరవడు!"

"అరచేయి కాదు, పెదాలే!"

"అమ్మో, వ్యవహారం ముదురుతోందే. నువ్వింక దయచేస్తే మంచిదేమో!"

"నీ సంగతి నాకు అర్థం కాదు. దగ్గరుండి కోటలో ప్రతి అంగుళం ఎరికపరిచావు. కానీ నీ శరీరం మాత్రం దాచుకుంటున్నావు...."

"ఖర్మంచాలక రేపు దొరవైతే కోట ఆనుపాన్లు చూసుకోవద్దూ, అందుకే కోట చూపించా."

"దొరగారి కోటలో పాగా వేయడంకంటే, దొరసాని ఒడిలో పాగా వేయడమే నాకిష్టం."

"నువ్వూ, దొరా ఇలా దొరసాని వెంటపడి తిరుగుతూండండి, అవతల రంగరాయుడు జమీందారు మన జమీమీద కన్నేసి ఉంచాడని అంటున్నారు..."

"కావాలంటే దొర జమీని కబళించమను. దొరసానిని నాకు వదిలిపెట్టమను!"

"ఇంత పెద్ద జమీకంటే నామీదే మనసు పడ్డావన్నమాటకు సంతోషం. దానికి బహుమతిగా నీకో చిన్న ప్రమోషన్. ఇలా రా ... కూర్చో! చేతులు కట్టుకుని నిలబడనక్కరలేదులే! మాటవరుసకి నిన్ను పెదాలమీద ముద్దు పెట్టుకోనిచ్చానే అనుకో, బదులుగా ఏమిస్తావు?"

"ఏం కావాలంటే అది!"

"నువ్వసలే సైతానువి. సైతాను పాపాలు చేయిస్తాడంటారు. ఈ అందమైన శరీరంచేత పాపాలు చేయిస్తావా? పాతాళంలో పడిపోతాను. ఎవరూ కాపాడరు. ఎందుకొచ్చిన బాధ? నువ్వు నన్ను మర్చిపోయి వెళ్లిపోతే పోలా?"

"నరకబాధ పెడుతున్నది నువ్వు. నన్ను సైతాను అంటున్నావు. కానీ అసలు సైతానువి. కవ్వించి, కవ్వించి అందకుండా చెలగాట మాడుతున్నది నువ్వు. నీముందు మోకరిల్లి, దీనంగా భంగపడుతున్నది నేను. నేనీ బాధ పడలేను. రేపే జమీ వదిలి వెళ్లిపోతా!"

"అప్పుడే అంత కోపమా, నా సైతాను ప్రియుడా! ప్రేమంటే ఆట కాదా? ఆట మధ్యలో మానేస్తే అవతలివాళ్లు ఉడికించరూ! మా బుజ్జిసైతాను ఉడుక్కుంటే ఎంత బాగుంటాడో తెలుసా? ఉడుకుడుకు ముద్దుల్లో ఊరి .... రా, రా! ఇదిగో, ఈ పెదాలు.. ఇవాళ్టికి... సరేనా?"

"సరిపోదు. మొత్తమంతా కావాలి!"

"ఇంకేం! త్వరగా కానీ! మన ఆశలు ఫలించే కాలం వచ్చింది! అబ్బ ...! కాస్త సుతారం! ఎంత సైతానైతే మాత్రం మరీ అంత మోటా?"

❁ ❁ ❁

"నువ్వు వాడిని సైతానంటే నేను ఒప్పుకోలేదు ఆనాడు. ఈనాడు ఒప్పుకుంటున్నాను. నమ్మక ద్రోహి! నా కోటలో నా భార్యతోనే ...."

"నేను అలాంటిదానినని మీరెలా అనుకుంటున్నారు, ప్రభూ! చెప్పుడు...."

"చెప్పుడు మాటా? నువ్వింకా బుకాయింపు మానవన్నమాట! వాడు రాత్రికి రాత్రి పారిపోయాడు. ఎందుకుట? ఏదో వెధవ పని చేయడం వల్లనే కదా! పైగా నీ... మా అమ్మగారి వడ్డాణం, మా వంశచిహ్నం ... వాడి గదిలో, వాడి నల్ల గ్లౌవ్స్ .. సైతాను గ్లౌవ్స్ అనేదానివే ... అదే, నీ పడగ్గదిలో .. ఇంకా బుకాయిస్తున్నావు, భ్రష్టురాలా!"

"నేజమే పతనమైపోయాను. ఆ సైతాను మూలంగా ..."

"కల్లబొల్లి ఏడుపు ఆపు. నిన్ను నెత్తికెక్కించు

కున్నందుకు తగిన శాస్తి! అయినా నీ మీద ప్రేమ చావలా. నీ గర్వాన్ని అణచడానికి ఓ అవకాశం- అణిగిందో సరి. లేదూ, ప్రాణాలు తీస్తాను!"

"మీరేం చేసినా భరిస్తాను, ప్రభూ!"

"భరించాలి. అందుకే ఈ భూగృహానికి వచ్చింది. నాకు మా నాన్నగారి పోలిక రానందుకు సంతోషించు. ఆయనే నా పరిస్థితిలో ఉంటే నిన్ను గుడ్డలూడదీసి ఆ పంజరంలో పెట్టేవాడు. పోనీ కదా అని చిన్న శిక్ష వేస్తున్నాను. ఇవాళ రాత్రంతా నువ్వు ఈ భూగృహంలోనే ఉండు. రాత్రంతా కూచుని చేసిన తప్పు గురించి ఆలోచించు. తెల్లారేసరికి నీకు బుద్ధి వస్తుందని ఆశ. రాకపోతే నీ ఖర్మ, నా ఖర్మ!"

● ● ●

"అతన్ని సైతాను అనేవారందరూ. నేనుమాత్రం దేవుడంటాను. నేను చెప్పినట్లుగానే చేసుకొచ్చాడు. రైతుల్ని పన్నుల వసూళ్ల పేరుతో రెచ్చగొట్టి ముసలి దొరకు వ్యతిరేకంగా తిప్పాడు. ఆ తర్వాత ఎలా సంపాదించాడో కోట గుట్టుమట్లన్నీ సేకరించాడు. ఎక్కడ ఏ గోడ బలహీనంగా ఉందో, కాపలావాళ్ల వేళలేమిటో, సమస్తం.. సైనికుల పని సులభమై పోయింది. ఓ రాత్రిలో కోట చేతికి చిక్కింది!"

"రంగరాయుడుగారూ! మీ తెలివి అమోఘం. మీ వెంకటాపురం జమీకి తోడు ఇది కూడా చేరింది కాబట్టి, ఇక మిమ్మల్ని మించిన రాజు లేడు. మీ సైతాను ఏడీ, కనబడడేం?"

"ఏమో! నాకూ కనబడలేదు. డబ్బిచ్చానా, అదుచ్చుకుని తుర్రుమన్నట్టున్నాడు. మనలో మన మాట, కోట చేతికి చిక్కగానే వీణ్ని లేపేద్దామనుకున్నాను. వాడు మనకంటే తెలివైనవాడులా ఉన్నాడు. తెల్లారే లోపు ఊరు దాటేసినట్టున్నాడు."

"ఇక్కడ లేకపోయిన తర్వాత ఎక్కడి కెళ్తే మాత్రం ఏం ప్రమాదంలెండి, అవునూ ఆ శూలానికి గుచ్చిన తల ముసలిదొరగారిదా?"

"చూడు, ఎంత ముసలాడో, పడుచుపిల్లను కట్టుకున్నాడు! వీళ్ల నాన్న మా జమీలో ఎందరిని చెరిచాడో లెక్కలేదు. మాకక్ష తీరింది!"

"ఆ పడుచు దొరసాని ఏమయిందో?"

"అదొక్కటే బాధ. దొరక్కుండా పారిపోయింది. దొరికితే .. గొప్ప అందగత్తెటలే! కోట అంతా గాలించమన్నాను. రాత్రికి రాత్రి ఎలా మాయమైపోయిందో ఎవర్నడిగినా చెప్పలేకపోయారు. తెలీని రహస్య స్థావరాలేవైనా ఉన్నాయాని సైతానుగాడిని అడుగుదామంటే వాడు పారిపోయాడు. ఎంత వెతికినా దొరసాని ఆచూకీ చిక్కలేదు. ఈ చుట్టుపట్లే ఉంటే కోటకి ఏ గతి పడుతోందో తెలుసుకుంటుందిలే!"

"ఏమిటి? కోట కూల్చేబోతున్నారా ఏం?"

"పూర్తిగా నేలమట్టం చేయడమే. దానిమీద విజయచిహ్నంగా రాతి మండపం కట్టించేస్తాను."

"దొరసానికి ఈ విషయం తెలిసి ఏడుస్తుందేమో!"

"ఏడవనీ, ఏడవనీ! చచ్చేదాకా ఏడవనీ! నరకకూపంలో పడి అరుస్తారంటారు చూడు, అలా అరవనీ, మనకేం!' ■

....23వ పేజీ తరువాయి

రాజేశ్వరి(కందుకూరు), కర్రి చంటి, కోరాపు సత్యవతి, కొవ్వూరి సత్యనారాయణరెడ్డి(కొమరిపాలెం), జె.వి.ఆర్.మూర్తి(ఖుర్దారోడ్), చీ.వెం.బృందావనరావు(తాడేపల్లిగూడెం), టి.సుగుణ(పోరంకి), శేషభట్టర్ విజయసారథి(సిద్దిపేట), కొడాలి పుండరీకాక్షుడు(ఆత్కూరు), బస్వా అప్పారావు(గొల్లపాలెం), ఎస్.ఎల్.నారాయణమూర్తి(జొన్నగిరి), బి.ఎల్.ఎం. ప్రసన్న(బొమ్మూరు), ఎం.శ్రీహరిరాజు(హాజీపురం), పైడిఘంటం రోహిణీబాల(చిలకలూరిపేట), కోట సమీరకుమారదేవ్(బేతవోలు), ఎన్.పట్టాభిరామ పిళ్లయ్(కుప్పం), కె.రఘురామిరెడ్డి(బుచ్చిరెడ్డిపాళెం), మాడ్గుల శశికళమోహన్(గోరంట్ల), కంది క్రాంతికుమార్(వరంగల్), పెద్దాడ రుక్మిణి, 'వాధూలస'(సిర్పూర్-కాగజ్‌నగర్), కె.త్రినాథరావు(సంబలపురం), పక్కి సుందరీకృష్ణ(జహీరాబాద్), ప్రసాదం విద్యాకుమారి(సున్నిపెంట), పి.రమాదేవి, జి.ఎన్.వరలక్ష్మి(గుంతకల్లు), పి.పద్మావతి(ఖమ్మం), ఎం.ఎస్. ఎన్.వేణుమనోహర్, బి.ఆర్.మూర్తి, సూర్యదేవర నాగమల్లేశ్వరరావు(మచిలీ పట్నం), అయ్యగారి పట్టాభిరామం(వూబలంక), ఈశ్వర నీలిమ(నెల్లూరు), కాసలనాటి రాధాకృష్ణమూర్తి, ఎం.వెంకటరెడ్డి, ఎస్.మణిమేఖలాశివం(కడప), గొడవర్తి సుభద్ర(ముంగండ), ఏ.వి.శ్యామలాంబ(కాజీపేట), ఇ.టి.రామారావు(శ్రీహరికోట), పాణ్యాం ఉమామహేశ్వరి(పెద్దాపురప్పాడు), ఏ.పద్మావతి, కుర్రా కృష్ణకుమారి(చెన్నయ్), జి.బి.గంగాధరశర్మ(దుళ్ల), బసా రామారావు(యర్రవరం), పి.వి.రత్నసుబ్బారావు(భిలాయి), డా॥పొన్నూరు రాధాకృష్ణమూర్తి(చినపరిమి), నమిలకొండ రాములు(వేములవాడ), భాగవతుల సరోజినీదేవి(పానగల్), టి.రాజేశ్వరి(పెదవాల్తేరు), ఎన్.సౌమ్య, వెల్లలూరు నీహారిక, పి.సత్యవతి(బెంగళూరు), పులిగడ్డ వసంతలక్ష్మి(గుంటుపల్లి), కె.ఆర్.గణపతిలింగం(కాకినాడ), తాండ్యాల రామచందర్, నీర్ల మదనయ్య, వారణాసి శ్రియ(చెన్నూరు), నర్రా సాంబశివరావు(గన్నవరం), ఫణిభట్ల వెంకటరామయ్య(పాల్వంచ), అల్దీ రామకృష్ణ(కలికిరి), శివలంక గిరిజ(కోదాడ), కొండుపర్తి సత్యలక్ష్మి(భువనేశ్వర్), సిహెచ్.శ్రీనివాసులు(రావులపాలెం), ఎం.ఎస్.రాజ్యలక్ష్మి(కావలి), శింగరాజు వేంకటహనుమంతరావు(కందుకూరు), యు.యు. ఉరుకుందు(ఎమ్మిగనూరు), జి.ప్రభు(ఆదిలాబాదు), కొత్తపల్లి స్వరలయ(చీరాల), సి.నారాయణమూర్తి(జట్నీ), ధూళిపాళ కామేశ్వరరావు(అత్తాపూర్), ముటుకుల లక్ష్మీనరసింహారావు(వైరా), ఎమ్మెస్మూర్తి(తాళ్లరేవు), ఎం.మునికృష్ణారెడ్డి(తిరుత్తణి), కందాళ శ్రీనాథ్(నెల్లూరు), ఆకొండి సూర్యనారాయణమూర్తి(అమలాపురం), దాసి బసవయ్య(అవనిగడ్డ). ■

